# 'మారేజ్ డే'

**మంత్రవాది మహేశ్వర్**

రోజూ ఆఫీసు నుంచి ఆరు దాటితేగాని రాని సుందరం ఆరోజు అయిదింటికే వచ్చేశాడు_ అంతే కాదు, 'అమరావతి'లో విడుదలైన క్రొత్త సినిమాకి రిజర్వ్ చేయించిన టిక్కెట్లతోసహా. ఇంటికొచ్చేసరికి సుందరానికి బాగా నచ్చిన రోజ్ కలర్ జపాన్ శారీ కట్టుకుని రడీగా వుంది సరళ. ప్రోగ్రామ్ ఎప్పుడో ఫిక్స్ చేసుకున్నట్టున్నారు. ఈ హడావిడి అంతటికీ కారణం వారి మారేజ్ డే.

పిల్లా పీచూ లేకపోవడంతో టింగురంగాలా తయారై ఆటో ఎక్కారు. పావుగంటలో ద్వారకా హోటల్ ముందాగింది ఆటో. స్వీటు హాటు పుచ్చుకుని ఆరున్నర అయ్యేసరికి హాలు కొచ్చేశారు వేడి వేడి కబుర్లు చెప్పుకుంటూ.

బైటవున్న పోస్టర్లు శృంగార చిత్రం అని ముద్రేసినట్టుగా వున్నాయి.

''ఏమిటండీ ఈ సినిమాకి తీసుకొచ్చారు? మనం 'ఆదర్శ దాంపత్యం' అనుకున్నాం కదా. అది అప్పుడే వెళ్లిపోయిందా'' అంది క్యూలో ఈలలేస్తున్న జనాన్ని, పోస్టర్లని చూసి అసహ్యించుకుంటున్నట్లుగా.

''పెళ్లిరోజున ఇలాంటివే చూడాలోయ్. అయినా ఇది 'అనురాగపుటంచులు' రాణీ మాలినీదేవి నవల ఆధారంగా తీసిన సినిమానోయ్.''

''ఏమిటి ఆ నవలా...మరి అదంత మంచి నవల. పోస్టర్లు చూస్తే ఇలా వున్నాయి'' అనుకుని-అంది.

''అలాగే వుంటుంది, పద'' ముందుకు నడిచాడు.

సినిమా మొదలయ్యేసరికి హాలంతా బాగా నిండి పోయింది. పైకి శృంగార చిత్రమా అన్న సరళలో కూడా చూడాలనే ఇష్టం లేకపోలేదు. సాఫీగా, సీరి



యస్‌గా సాగిపోతుంది నవల. కానీ, సినిమాలో ఎన్ని ఊహాలో పాటలకోసమన్నట్లు. హీరో పెళ్లిరోజు సీను....

బెడ్ రూంలోంచి బృందావన్ గార్డెన్స్..ఇద్దరూ కాసేపు పొర్లటం....తరువాత హైదరాబాద్ ఇందిరా పార్క్...వర్షం...తడిసి ముద్దవడం (జలుబు చేస్తుందనే భయం లేకుండా)...హీరోయిన్‌ని తన కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి చేసి పారేస్తున్నాడు. ఒకరి పెదాలు మరొకరి పెదాలతో కలుస్తూండగా — కరెంటు పోయింది.

హాలులో కొందరికి(చాలామందికే) మతే పోయింది.

వున్న జనరేటరూ ట్రబులిచ్చింది.

జనం ఈలలూ...అరుపులు...గోల.

సినిమా అంత బావుండకపోతే, బోర్ కొట్టినట్లయితే సుందరం సరళని సినిమా చూడనివ్వడు. ఏవో జోక్స్ కట్ చేస్తూనే వుంటాడు.

ఎవరైనా హాల్లో వీళ్లిద్దరినీ చూసినట్లయితే ఈర్ష్య పడక మానరు. ముసలివాళ్లకు కూడా 'వయసు' గుర్తొస్తుంది. వెనకాల కూర్చున్నవాళ్లకి కాస్త ఇబ్బందే. ''అబ్బ సరిగ్గా కూర్చోండి. ఎవరైనా చూస్తే బాగుండదు'' అని సరళ ఎన్నిసార్లు అంటుందో లెక్కలేదు.

అయిదు నిమిషాల తరువాత కరెంటు వచ్చేసింది పోయిన మతులతో.

సినిమా అవుతుండగానే — ''కరెంటు ఇంతసేపు పోతుందని తెలిస్తే నిన్ను 'కిస్' చేసుండేవాడిని—'' అని లోపలనుకున్న సుందరం బయటికనేశాడు సరళతో.

కరెంటు పోయిన సమయంలో తమ మొదటి రాత్రులని, సుందరం ప్రవర్తనను ఊహించుకుంటున్న సరళ ''అయితే ఇందాక....చేసింది మీరు కాదా...'' అనగానే గుండెనెవరో తాడేసి కట్టి లాక్కుపోయినట్టుంది సుందరానికి.

అదేమిటో - అంత ప్రేమగా వుండే సుందరం ఆ రాత్రి సరిగా మాట్లాడనేలేదు సరళతో.


DAP
బ్రాహ్మి-విటా (గ్రాన్యూల్స్)



★ జ్ఞాపకశక్తిని పెంచుతుంది.
★ శారీరక మరియు బుద్ధి వికాసానికి

DAP
బ్రాహ్మి-విటా



★ ఆరోగ్య వర్ధకము
★ మానసిక ఒత్తిడులను దూరం చేస్తుంది - సుఖనిద్ర నిస్తుంది.

DAP
బ్రాహ్మి-విటా



★ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.
★ శక్తి నిల్వలను పూరిస్తుంది.

(ఆయుర్వేదీయ ఔషధి)

దక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లి
సైదాబాద్, హైదరాబాద్-500 659.
స్టాకిస్టు : శ్రీలక్ష్మి మెడికల్స్.
3-4-229, కాచిగూడ స్టేషన్ రోడ్, హైదరాబాద్-500 027. Ph-68547



వనితా జ్యోతి
సచిత్ర మాసపత్రిక

వనితాభ్యుదయానికి
అత్యున్నత రాజపథం
'వనితాజ్యోతి' నెలనెలా
పఠనం





వనితల
మనోభావాలను
ప్రతిబింబిస్తూ
మిమ్మలరిస్తున్న
ఉత్తమ శ్రేణి పత్రిక